TIMES OF VARTHA (15-01-24)f_times of varha main (13-2).qxd 1/15/2024 6:55 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | సోమవారం, 15 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 192 | పేజీలు 07 | వెల : 6/-


## హిట్ అండ్ రన్ ప్రమాదాల్లో పరిహారం పెంచండి



కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ:** హిట్ అండ్ రన్ (ఢీ కొట్టి పారిపోవటం) ప్రమాదాల్లో మరణాలు, తీవ్ర గాయాలు జరిగితే పరిహారం మొత్తాన్ని ఏటా పెంచవచ్చో లేదో పరిశీలించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఎనిమిది వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. తదుపరి విచారణను న్యాయస్థానం ఏప్రిల్ 22కి వాయిదా వేసింది. మోటారు వాహనాల (ఎంవీ) చట్టం, 1988 ప్రకారం ఎవరైనా హిట్ అండ్ రన్ ప్రమాదంలో మరణిస్తే.. కేంద్రం సూచించిన విధంగా రూ. 2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తంలో పరిహారం చెల్లించాలనీ, తీవ్రమైన గాయమైతే అది రూ. 50వేలుగా చెల్లించాలన్న విషయాన్ని సుప్రీంకోర్టు గుర్తించింది. ఎంవీ యాక్ట్ కింద పరిహారం పథకం గురించి ఇలాంటి ప్రమాదాల బాధితుల కుటుంబ సభ్యులకు తెలియజేయాలని పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం 2016లో 55,942 హిట్ అండ్ రన్ ప్రమాదాలు నమోదు కాగా.. 2022లో ఈ సంఖ్య 67,387కి పెరిగిందని నమోదైందని జస్టిస్ ఎఎస్ ఓకా, పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం తన ఉత్తర్వుల్లో పేర్కొన్నది.

# మణిపూర్ గాయాలు మాన్పుతాం



**తౌబాల్:** మణిపూర్ ప్రజానీకానికి కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ శాంతి సామరస్య సందే శం వెలువరించారు. మీ బాధలను పంచుకుంటామని, తోడుగా ఉంటామని మణిపూర్ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఆదివారం ఆయన మణిపూర్‌లోని తౌబాల్ నుంచి తమ సారధ్యపు భా రత్ జోడో న్యాయ్ యాత్ర ప్రారంభించారు. తెగల నడుమ ఘర్షణలతో రగిలిపోతున్న మణిపూర్ పరిస్థితి పట్ల ఈ నేత ఆందోళన వ్యక్తం చే శారు. రాష్ట్రానికి శాంతి సామరస్యం తిరిగి వచ్చేలా చూస్తామని ఈ సందర్భంగా ఆయన వాగ్దా నం చేశారు. తౌబాల్‌లో న్యాయ్ మైదాన్ పేరిట వెలిసిన గ్రౌండ్‌లో ఆరంభం నేపథ్యం లో ఏర్పాటు అయిన బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపిలకు అసలు మణిపూర్ భారత్‌లో అంతర్భాగం అనే విషయం గుర్తుందా? దీనిని మరిచిపో య్యారా? అని రాహుల్ విరుచుకుపడ్డారు. ఘర్షణలతో ఇక్కడ లక్షలాది మంది కష్టనష్టాలు అనుభవిస్తున్నారు. ఎంత జరిగినా ఇక్కడి శోకతప్త ప్రజలను ఓదార్చేందుకు, వారి కన్నీరు తుడిచివేసేందుకు కనీసం ఇక్కడ రాలేదు. మీ చేతిలో చేయ్యేసేందుకు, మిమ్నల్ని అక్కున చేర్చుకుని సేదదీర్చేందుకు రాలేదు. మీ బాధ వారి బాధ కాదా? మిమ్మల్ని ఈ దేశంలోని అంతర్భాగం అనుకోవడం లేదా? అని ప్రశ్నించారు. మణిపూర్ ప్రజలు ఎదుర్కొంటున్న కడగండ్ల గు రించి తమకు తెలుసునని, వారు ఇళ్లూ వాకిళ్లు వదిలిపెట్టి , ప్రాణరక్షణకు పరుగులు తీసే పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. ఇది జాతికి సంబంధించిన పెనుగాయం. ప్రధాని మోడీ కానీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి కానీ దీని గురించి ఆలోచించే కనీస బాధ్యత లేదా? అని నిలదీశారు. ఇక్కడి గాయపడ్డ మనసులను, వారి విషాదాన్ని తాము పంచుకొంటామని హామీ ఇచ్చారు. తిరిగి ఈ ప్రాంతంలో శాంతి సామరస్యం నెలకొనేలా చూస్తామని, ఈ యాత్ర ఇక్కడి నుంచి ఆరంభిస్తున్న దశలో ఇది తాను ఇస్తున్న మాట అని తెలిపారు. ప్రధాని మోడీకి సముద్ర తీరాల వెంబడి తిరిగే తీరిక ఓపిక ఉంది. సముద్రాలలో స్నానం చేసే సరదా ఉంది. అయితే మండుతోన్న మణిపూర్‌ను సందర్శించే సమయం లేదని రాహుల్ విమర్శించారు. అంతకు ముందు రాహుల్ స్థానిక ఖోంగ్జామ్ యుద్ధ స్మారక స్తూపం వద్దకు చేరుకుని అమరులకు నివాళులు అర్పించారు. 1891లో జరిగిన ఆంగ్లో మణిపూర్ వార్‌లో బలి అయిన వారిని రాహుల్ స్మరించుకున్నారు. రాజధాని ఇంఫాల్‌కు తొలుత విమానంలో వచ్చారు. విమానాశ్రయంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో స్వాగతం పలికారు.

### బిజెపి పెదవులపై రామ నామం, వెంట కత్తికటార్లు

రాహుల్ గాంధీ ఆయన బృందం తలపెట్టిన యాత్ర ఆరంభసూచకంగా వీరు ప్రయాణించే బస్సును కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పచ్చజెండా చూపి ప్రయాణానికి సంకేతం వెలువరించారు. ప్రధా ని మోడీ ఈశాన్య రాష్ట్రాలలో కేవలం ఓట్లు అడిగేందుకు వస్తుంటారని, రామ్ రామ్ అంటూ ఓట్లు అడుగుతారు కానీ ఇక్కడి ప్రజలకు చేసేదేమీ లేదని విమర్శించారు. బిజెపి రామనామం జపిస్తుంది. అయితే విద్వేషపు కత్తిని పెట్టుకుని సంచరిస్తుందని ఖర్గే తెలిపారు. కాంగ్రెస్ ఎప్పుడూ సామాజిక న్యాయానికి, లౌకికతకు కట్టుబడి ఉంటుంది. సమానతను పాటిస్తుంది. ఇందులో అంతర్భాగంగానే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను చేపట్టినట్లు వివరించారు. ముప్పు వాటిల్లిన దేశ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పరిరక్షణకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందని తెలిపారు. పాసిస్టు శక్తులతో పోరాడేందుకు రాహుల్ యాత్ర సాగుతుందని వివరించారు. రాహుల్ ఆధ్వర్యంలో సాగే భారత్ జోడో యాత్ర 2 దేశవ్యాప్తంగా 6713 కిలోమీటర్ల దూరం సాగుతుంది. 110 జిల్లాల పరిధిలోని 100 లోక్‌సభ స్థానాలు, 337 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మార్గాల మీదుగా ఈ యాత్ర ఉంటుంది. మణిపూర్‌లో ఆరంభమైన ఈ యాత్ర 67 రోజులకు మార్చి 20వ తేదీన ముంబై చేరుకుని ముగుస్తుంది. రాహుల్ జోడో న్యాయ్ యాత్రలో కాంగ్రెస్ సీనియర్ నేతలతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

# భారీ పెట్టుబడులే లక్ష్యం

**భారీ పెట్టుబడులే లక్ష్యం**

**దావోస్‌లో అంతర్జాతీయ స్థాయి కంపెనీల సీఈఓలతో భేటీ**

**కీలక రంగాల్లో పెట్టుబడులపై సంతకాలు చేసే అవకాశం: మంత్రి శ్రీధర్ బాబు**

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



రాష్ట్రానికి భారీఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా తమ దావోస్ పర్యటన సాగుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అనుకూలతలు, బలాబలాలు, తమ ప్రాధాన్యతలను వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదిక ద్వారా చాటి చెబుతామని తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు స్విట్జర్‌లాండ్‌లోని దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం 54వ వార్షిక సమావేశంలో పాల్గొనడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం పర్యటనకు సంబందించిన వివరాలను ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో వెల్లడించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో పాల్గొనాల్సిందిగా రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఆహ్వానం అందిందని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రపంచ ఆర్థిక ఫోరం సమావేశానికి వెళ్తున్న రాష్ట్ర అధికారిక బృందానికి సీఎం నేతృత్వం వహించడం ఇది తొలిసారని పేర్కొన్నారు. ఈ బృందంలో ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శితో పాటు ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి కూడా ఉంటారని తెలిపారు. విదేశీ, భారతీయ పారిశ్రామికవేత్తల ను కలుసుకుని కొత్త ప్రభుత్వ విజన్, ప్రాధాన్యతలను వివరించడానికి వరల్డ్ ఎకనామిక్ ఫోరం అవకాశం ఇస్తుందని అభిప్రాయపడ్డారు. ఐటీ రంగంలో అగ్రగామిగా, లైఫ్ సైన్సెస్ రంగానికి హబ్‌గా ఉన్న తెలంగాణ బలాలను ప్రపంచానికి చాటి చెప్పి పెట్టుబడులను ఆకర్షించడానికి ఇది చక్కటి వేదిక అని పేర్కొన్నారు. మూడు రోజుల దావోస్ పర్యటనలో తాను, సీఎం కలిసి 70 మందికి పైగా పారిశ్రామిక దిగ్గజాలను కలవబోతు న్నామని వెల్లడించారు. తాము సమావేశం కాబోతున్న వారిలో నొవర్తీస్, మెడ్ ట్రానిక్స్, ఆస్ట్రాజనిక, గూగుల్, మాస్టర్ కార్డ్, బేయర్, ఎల్డీసీ, యూపీఎల్ తదితర అంతర్జాతీయ కంపెనీల సీఈఓలు, సీఎక్స్ఓలు ఉన్నారని తెలిపారు. భారత్‌కు చెందిన టాటా, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, జేఎస్‌డబ్ల్యూ గోద్రెజ్, ఎయిర్‌టెల్, బజాజ్ వంటి సంస్థల ప్రతినిధులతో భేటీ అవ్వడమే కాకుండా సీఐఐ, నాస్కం వంటి వ్యాపార ఛాంబర్స్ ప్రతినిధులతో సమావేశం అవుతామని వివరించారు. దావోస్ పర్యటన విజయవంతం కావటానికి ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదిలిపెట్టడం లేదనీ, ఫార్మా, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆహార శుద్ధి, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాల్లో పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేసే అవకాశం ఉందని వెల్లడించారు. తొలిసారి దావోస్ పర్యటనలోనే సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక గౌరవం దక్కిందనీ, ఆయనను వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్‌లో మాట్లాడవలసిందిగా ఆహ్వానించారని వెల్లడించారు. అక్కడ జరగబోయే చర్చాగోష్టిలో పురోగమిస్తున్న వైద్యరంగంపై అభిప్రాయాలను పంచుకుంటారని తెలిపారు. "ఫుడ్ సిస్టమ్స్ అండ్ లోకల్ యాక్షన్" అనే అంశంపై జరగనున్న అత్యున్నత స్థాయి సదస్సులో పాల్గొని అగ్రి %--% ఎకానమీపై వాతావరణ మార్పుల ప్రభావం, రైతుల జీవనోపాధిని పరిరక్షించడానికి వాతావరణం ప్రకారం సాగే వ్యవసాయాన్ని ప్రోత్సహించే చర్యలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఏఐ పరిశ్రమ వర్గాలు ఏర్పాటు చేస్తున్న చర్చా వేదికలో "డెవలపింగ్ స్కిల్స్ ఫర్ ఏఐ" అనే అంశంపై తాను మాట్లాడటమే కాకుండా టెక్ కంపెనీలు, వర్తక సంస్థలు, ప్రవాసీ భారతీయ పారిశ్రామికవేత్తలను కూడా కలుసుకుంటానని చెప్పారు. ఈ పర్యటనలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యక్షుడు బ్రెండే బోర్జ్‌తో సమావేశం అవుతామని ప్రకటించారు. రాష్ట్రంతో వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి బలమైన వ్యవస్థీకృత సంబంధాలున్నాయనీ, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి సంబంధించిన సెంటర్ ఫర్ 4త్ ఇండిస్ట్రీయల్ రెవల్యూషన్ (సీ4ఐఆర్) సదస్సు హైదరాబాదులో జరగబోతున్న విషయాన్ని గుర్తు చేశారు.

## మల్లన్న జాతరకు పోటెత్తిన భక్తులు



2లో..

## ప్రాచీన కాలం కోనేరు పునరుద్ధరణ

**శ్రీ సిద్ద రామేశ్వర ఆలయ ప్రాంగణంలో ఓం నమో శివాయ భారత నాట్యం**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



2లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
15-01-2024



## మంత్రి పొంగులేటి సంక్రాంతి శుభాకాంక్షలు



**టైమ్స్ఆఫ్ వార్త - ఖమ్మం**

తెలుగింట పెద్ద పండుగ సంక్రాంతి పర్వదినాన్ని అంతా సంబురంగా జరుపుకోవాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆకాంక్షించారు. కుటుంబ సమేతంగా విదేశీ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. ఆరుగాలం శ్రమించే రైతన్నల పంటలు ఇంటికొచ్చే సందర్భంలో వచ్చే ఈ పండుగ ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కర్షకులందరికీ లబ్ధి చేకూరుస్తామని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కౌలు రైతులు సహా కూలీలు, అన్నిరకాల కార్మిక, శ్రామికులకు అండగా నిలుస్తామని అన్నారు. వాకిళ్లలో ఆడపడుచులు తీర్చిదిద్దిన తీరొక్క రంగవల్లులు, పేర్చిన గొబ్బెమ్మలు, కలసిమెలిసి చేసుకునే పిండివంటలు, డూడూ బసవన్నల ఆటలు.. అత్తారింటికి వచ్చిన కొత్త అల్లుళ్లతో అంతా సందడి నెలకొనే ఈ సంప్రదాయం ఎంతో మధురానుభూతిని మిగులుస్తుందని పొంగులేటి తెలిపారు.

# మల్లన్న జాతరకు పోటెత్తిన భక్తులు

**జనసంద్రమైన దేవాలయ ప్రాంగణం**

**స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు**

**భక్తుల రద్దీతో దర్శనానికి దాదాపు నాలుగు గంటల సమయం**

**సౌకర్యాల కల్పనపై ఆఫీసర్ల నిర్లక్ష్యం**

**ఇబ్బందులు పడిన భక్తజనం**



**టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:**

హన్మకొండ జిల్లా ఐనవోలు శ్రీ మల్లిఖార్జున స్వామి జాతరకు భోగి పండుగ ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో భారీగా తరలివచ్చారు. జాతరలో భక్తులకు ఎక్కడ చూసిన అసౌకర్యంగా ఉందని, స్వామి వారి దర్శనానికి సుమారు నాలుగు నుంచి ఐదు గంటల సమయం పడుతుందని, చిన్న పిల్లలు క్యూ లైన్లో చాలా అవస్థలు పడుతున్నారు. గుడి ప్రాంగణంలో కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదని, అధికారులు చలవ పందిర్లు వేసి చేతులు దులుపుకున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామి వారి దర్శనానికి రూ.500 వందల టికెట్ ధర పెట్టారు. ఐనా స్వామి దర్శనం సకాలంలో జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కమిటీ సభ్యులు, అధికారులు భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, క్యూ లైన్స్ లల్లో మంచినీటినీ సరఫరా చేయాలని కోరారు. జాతరలో పోటెత్తిన భక్తజనం హనుమకొండ జిల్లా అయినవోలు మల్లికార్జున స్వామి దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారికి ఇష్టమైన బండారి(పసుపు)ని ధరించి, శివసత్తులతో ఐదు అంతస్థుల బోనాలను తలపై ఎత్తుకుని, డప్పువాయిద్యాలతో శిఖాలు ఊగుతూ, గజ్జెలతో కూడిన వస్త్రాలను ధరించి కన్నుల పండువగా స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయ ప్రాంగణమంతా జనసంద్రమై ప్రాముఖ్యతను సంతరించుకుంది.

### మల్లన్న స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

భోగి పర్వదినం సందర్భంగా ఆదివారం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్యే





కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, వరంగల్ డీసీసీబీ చైర్మన్ రవీందర్ రావు, హన్మకొండ జడ్పీ చైర్మన్ సునీల్ బాబు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఐనవోలు శ్రీమల్లిఖార్జున స్వామి చాలా మహిమగల స్వామి అని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, సిరిసంపదలతో క్షేమంగా ఉండాలని స్వామి వారిని కొరుకున్నామని అన్నారు. భక్తులు సంయమనం పాటించి, స్వామి వారిని దర్శించుకుని, క్షేమంగా తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

## యువత ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు దోహదం చేస్తాయి

**ఎల్.ఎస్.ఆర్. కన్స్ట్రక్షన్స్ ఎం.డి. లింగాల రాధా సుధీర్ రెడ్డి**

**మదనాపురం గ్రామంలో ముగిసిన జిల్లా స్థాయి గ్రామీణ క్రీడోత్సవాలు**





**టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:**

మహబూబాద్ జిల్లా గూడూరు మండలం మదనాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రీ.శే. లింగాల పద్మ వెంకటరెడ్డి జ్ఞాపకార్థం 12,13,14 తేదీ లల్లో నిర్వహించిన జిల్లా స్థాయి గ్రామీణ క్రీడోత్సవాలు కబడ్డీ, వాలీబాల్, షటిల్, క్రికెట్, చెస్, క్యారం బోర్డ్ క్రీడోత్సవాలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఎల్.ఎస్.ఆర్. కన్స్ట్రక్షన్స్ ఎం.డి లింగాల రాధా సుధీర్ రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు దోహదం చేస్తాయని, క్రీడల్లో రాణించడం ద్వారా యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, గ్రామీణ స్థాయి క్రీడల అభివృద్ధికి ప్రభుత్వాలు పెద్దపీటవేసి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయాలని ప్రభుత్వాలను కోరారు. ఫైనల్స్ పోటీల్లో షటిల్ ప్రథమ బహుమతి బ్రాహ్మణ పెల్లి టీం, ద్వితీయ బహుమతి సూరిపెల్లి, చెస్ ప్రథమ బహుమతి గుండెంగ గ్రామానికి చెందిన కందిక శ్రీను, ద్వితీయ బహుమతి గాజుల గట్టు గ్రామానికి చెందిన సంతోష్, అలాగే కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, క్యారం బోర్డ్ క్రీడాలల్లో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ బహుమతులకు నగదు పురస్కారంతో పాటు, షీల్డ్ లను ఎల్.ఎస్.ఆర్. కన్స్ట్రక్షన్స్ మేనేజర్ ఎక్కటి వాసుదేవ రెడ్డి బహుకరించారు. ఈ క్రీడోత్సవాల విజయవంతానికి క్రీడా సామాగ్రిని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొక్కల ఆరోగ్యం అందించారు. ఈ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమాల్లో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లింగాల యాదవ రెడ్డి, గోడ వాల్య, మోహన్, మాలతి, బాలాజీ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శ్రీను, వెంకన్న, అజయ్, కరుణాకర్, కృష్ణ, మహేందర్, నరేష్, విష్ణు, సాయి, వెంకటేష్, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ పేమెంట్ యాప్‌తో వ్యాపారికి మోసం..

**డబ్బులు చెల్లించినట్లుగా చూపి పరారైన వైనం**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

కిరాణా దుకాణంలో కొనుగోలు చేసిన వస్తువులకు ఫేక్ పే టీఎంతో చెల్లింపు చేసినట్లుగా చూపి ఇద్దరు యువకులు పారిపోయిన ఘటన ఎడపల్లి మండలంలో శనివారం చోటు చేసుకుంది. మోసం చేయడానికి కూడా క్లాసులు ఉంటాయి అంటూ సినిమాల్లో చూపిస్తే కామెడీగా కొట్టి పారేస్తాం. సమస్తం ఆన్ లైన్ మయంగా మారిపోయిన ప్రస్తుత పరిస్తుతుల్లో ఆసినిమా సంఘటనలు నిజంగానే కనిపిస్తుంటే ఔరా! అనిపిస్తోంది.ఇంతకీ ఏం జరిగిందంటే.. దర్జాగా ఓదుకాణంలోకి వెళ్లి వేలాది రూపాయాల బిల్లు చేసి ఫోన్ లోని నకిలీ యాప్ ద్వారా చెల్లింపు చేసినట్టు నటించి చక్కగా పారిపోయారు ఇద్దరు.పేటీఎం యాప్ పరిచయం అవసరం లేని పేరు.గతంలో కేవైసీ ఉంటేనే లావాదేవీలు జరిగేవి. ఇప్పుడు కేవైసీ లేకుండానే ఈజీగా లావాదేవీలు జరుగుతున్నాయి. దీన్ని అదునుగా చేసుకుని కొందరు కేటుగాళ్ళు పేటీఎం నకిలీ యాప్ ని క్రియేట్ చేసి సొమ్ము కాజేస్తున్నారు. టెక్నాలజీ పెరుగుతున్నకొద్దీ ఆన్లైన్ పేమెంట్ విపరీతంగా పెరిగిపోతున్నాయి.దీన్ని ఛాన్స్ గా తీసుకుని కొందరు కేటుగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు.ఫోన్ పే నుండి గూగుల్ పే వరకు వచ్చిన నకిలీ మాయాజాలం ఇప్పుడు పేటీఎం వరకు పాకింది. పేటీఎంలో ఎలా నకిలీ యాప్ ని క్రియేట్ చేసి కేటుగాళ్లు మోసానికి ఎలా పాల్పడు తున్నారో చూడండి.ఎడపల్లి మండలంలో శనివారం జరిగిన ఓ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలోని ప్రధాన రహదారిపై గల ఓకిరాణా దుకాణానికి వెళ్లిన ఇద్దరు యువకులు వెయ్యి రూపాయల విలువైన సామాన్లు కొనుగోలు చేశారు. పేటీఎం ద్వారా బిల్లు చెల్లిస్తామంటూ షాప్ యాజమాని స్కానర్ తీసుకున్నారు. ట్రాన్సాక్షన్ జరిగే సమయానికి అప్పటికే కేటుగాళ్ల వద్ద ఉన్న పేటీఎం యాప్ ద్వారాడబ్బు చెల్లించినట్లు గ్రీన్ కలర్ టిక్ మార్క్ చూపించాడు.తన ఖాతాలోకి డబ్బు వచ్చిందని అనుకుని షాపు ఓనర్ వారిని పంపించేసే సమయంలో. ఖాతాలో చూస్తే డబ్బు జమ కాకపోవటంతో అనుమానం వచ్చిన షాప్ యాజమాని వారిని పిలిచే లోపు బైక్ పై స్పీడ్ గా పారిపోయారు.మోసపోయానని గుర్తించిన షాపు యజమాని ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపాడు.నకిలీ యాప్ లతో మోసాలకు పాల్పడుతున్న ముఠాలతో వ్యాపారులు తస్మాత్ జాగ్రత్త అని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## భోగి సందర్భంగా పలు ఆలయాల్లో గోదాదేవి కల్యాణోత్సవం..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**





సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భోగి సందర్భంగా జానకంపేట్ గ్రామ శివారులో గల శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంతో పాటు సారంగపూర్ వద్దగల ఎన్సిఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీలో గల రామాలయంలో ఆదివారం గోదాదేవి కల్యాణంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ గోదా దేవికల్యాణం నిర్వహించడం జరిగిందని అర్చకులు పేర్కొన్నారు. ప్రతీ ఏటా బోగీ పండగ రోజు లోక కళ్యాణార్థం గోదాదేవి కళ్యాణంతో పాటు లక్ష్మి సమేత నరసింహస్వామిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఆలయ ఆవరణలో యజ్ఞం నిర్వహించారు. విపత్కర పరిస్థితులు తొలగి ప్రజలందరూ పాడి, పంటలతో సుబిక్షంగా ఉండాలని స్వామి వారిని కోరినట్లు అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా మొదలైన భోగి సంబరాలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



ఎడపల్లి మండలంలో ఆయా గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి.మూడ్రోజుల పాటు సాగే ఈ సంక్రాంతి వేడుకల్లో తొలిరోజు భోగి వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు.పల్లెల్లో ప్రజలు వేకువజామున లేచి ఇండ్ల ముందు కళ్ళాపి చల్లి రంగురంగుల ముగ్గులు వేసి అందంగా తీర్చిదిద్దారు. భోగి మంటలు వేసుకుని..వాటి చుట్టూ ప్రజలు ఆటపాటలతో సందడి చేశారు.హరిదాసులు, గంగిరెద్దులు,డీజే పాటలతో ప్రజలు సంక్రాంతి శోభతో ఉట్టిపడుతున్నాయి. చిన్నారులు,యువకులు పెద్ద ఎత్తున గాలిపటాలను ఎగురవేస్తున్నారు. నేడు సంక్రాంతి పండుగను ప్రజలు నిర్వహించనున్నారు.

# ప్రాచీన కాలం కోనేరు పునరుద్ధరణ

**శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయ ప్రాంగణంలో ఓం నమో శివాయ భారత నాట్యం**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**టైమ్స్ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిది/బిక్కనూర్**



ప్రాచీన కాలం నాటి ఆలయాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బిక్కనూర్ మండల కేంద్రంలోని సిద్ధిరామేశ్వర ఆలయం వద్ద ఆలయ కోనేరు పునరుద్ధరణ సందర్భంగా కోనేరు సమీపంలో ఓం నమో శివాయ, భరత నాట్య కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పురాతన బావులను దాతల సహకారం పునరుద్ధరణ చేయడం వల్ల భావితరాలకు పురాతన కట్టడాల ప్రాముఖ్యత తెలుస్తుందని చెప్పారు. భోగి రోజు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. దాతలు కావూరి కల్పన, రమేష్ ముందుకు రావడం అభినందనీయం కొనియాడారు. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ పాడు బడిన బావులను పునరుద్ధరించడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడి సంబరాలు భాగంగా పరంపర సౌజన్యంతో శంకరనంద కళాక్షేత్ర ఆధ్వర్యంలో ఓం నమో శివాయ, భరతనాట్య కార్య





క్రమాలు నిర్వహించారు. శివపార్వతుల నృత్యం, భరతనాట్యం కల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు వచ్చి వీక్షించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జిల్లా నలుమూలల నుండి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి కళా ప్రదర్శన ను తిలకించారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎడపల్లి విద్యార్థిని ఎంపిక

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

రాష్ట్రస్థాయి అండర్14 కబడ్డీ ఛాంపియన్ సిప్ కి ఎడపల్లి జడ్పిహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థిని ఎంపికయ్యారని హెడ్మాస్టర్ సునీత తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి ఎంపికలో ముస్కాన్ ప్రతిభ కనబరిచింది.ఈనెల16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జనగాం జిల్లా ధర్మకంచలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుంది ఎంపికైన విద్యార్థిని క్రీడాకారిణిని ముస్కాన్ ను హెడ్మాస్టర్ సునీత, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ షేక్ ఆయుబ్,పిఈటి జ్యోతిలు అభినందించారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 15-01-2024


# తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నా వారిపై చర్యలు తీసుకోవాలి

## విలేకరుల సమావేశంలో బాధితుడు పాలకుర్తి కృష్ణ దంపతులు ఆవేదన

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం




2004 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఖమ్మం అర్బన్ సర్వే నంబర్ 94 లో 100 గజాల నివాస ఇంటి స్థలం పట్టాను పాలకుర్తి జ్యోతి పేరుతో మంజూరు చేయటం జరిగిందని , అన్ని అనుమతులు తీసుకొని ఇంటిని నిర్మించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ , అతని భార్య పాలకుర్తి జ్యోతి తెలిపారు. ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాలకుర్తి కృష్ణ మాట్లాడుతూ ... ప్రభుత్వం మంజూరు చేసిన నివాస స్థలంలో ఇంటిని నిర్మించుకోవటం జరిగిందని ఆ విలువైన భూమిని తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకొని మాపై కార్పొరేటర్ భర్తలు బిక్కసాని జస్వంత్ , ఆళ్ల అంజిరెడ్డి లు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఇదే స్థలాన్ని 2004 సంవత్సరంలో వైరా ఎమ్మార్వోగా పని చేస్తూ, ఎలక్షన్ డ్యూటీ లో మరణించిన కందుల నాగేశ్వరరావు భార్య కందుల మార్తమ్మకు 2011 సంవత్సరంలో అవార్డు కాపీ కింద , సర్వేనెంబర్ 94 లో 175 గజాల నివాస స్థలాన్ని ప్రభుత్వం ఇవ్వటం జరిగిందని , కందుల మారతమ్మ, అతని కుమారుడు కందుల అనిల్ ( రెవిన్యూ ఉద్యోగి ) చెబుతున్నారని , ఈ స్థలాన్ని 2019 సంవత్సరంలో గంగసాని అప్పారావు , బిక్కసాని సాయి గీత ( 20వ డివిజన్ కార్పొరేటర్ బిక్కసాని ప్రశాంత లక్ష్మి అత్త ) బిక్కసాని జస్వంత్ కు తల్లి...కందుల మారతమ్మ , కందుల అనిల్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ,2011 సంవత్సరంలో వాళ్లకి నిజంగా 175 గజాల రివార్డ్ కాపీ ఇచ్చుంటే , వాళ్లు 2021 రెవెన్యూ శాఖ నుండి ఎన్ఓసి తీసుకొని జస్వంత్ తల్లి సాయి గీత , గంగసాని అప్పారావు కు రిజిస్ట్రేషన్ చేయవలసి ఉంటుందనిని తెలిపారు . కానీ రెండు సంవత్సరాల ముందే అంటే 2019 సంవత్సరంలోనే ఎలాంటి ఎన్ఎసి లేకుండా రిజిస్ట్రేషన్ చేశారని విమర్శించారు . 2019 సంవత్సరంలో గంగసాని అప్పారావు , బిక్కసాని సాయి గీత , ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో టి ఎస్ బి పాస్ లో ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని , ఆ టైంలో కూడా ఎలాంటి ఎన్వోసీ పెట్టలేదని తెలిపారు. అంతకంటే ముందే 2011 నే తాము ఇంటి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. 2004 తర్వాత నిర్మాణంలో ఉన్న నా ఇంటికి ఏ విధంగా పర్మిషన్ వారికి ఇచ్చారో తెలియడం లేదని , నా దగ్గర 2004లో 100 గజాలు ఇచ్చినట్టుగా పట్టా , 2004 తర్వాత నిర్మాణం చేయుట నా ఇంటి ఫోటోలు నా దగ్గర ఉన్నాయి అన్నారు. ఈ స్థలం వివాదం పై టిఆర్ఎస్ మాజీ మంత్రి అనేకసార్లు నన్ను బెదిరించి , నాకు ప్లాట్ వదులుకోవాలని వార్నింగ్ ఇవ్వడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్ కు సహకరించిన కందుల మార్తమ్మ , కందుల అనిల్ కుమార్ , గంగసాని అప్పారావు , బిక్కసాని సాయి గీత , బిక్కసాని జస్వంత్ , ఆళ్ల అంజిరెడ్డి , బిల్డింగ్ అండ్ ప్లానర్ వెంకట్రావులపై చట్టపరంగా చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానోత్ భద్రు నాయక్ , సంఘం జిల్లా నాయకులు పి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు .

# 16న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి పౌర సన్మానం

## బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ , విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి పౌర సన్మాన కార్యక్రమం 16వ తేదీన సాయంత్రం 5 గంటలకు మండల కేంద్రంలోని సాయిబాబా గుడి ఎదురుగా గల సభా ప్రాంగణం నందు నిర్వహించడం జరుగుతుంది. కావున మండలంలోని ముఖ్య నాయకులు వివిధ గ్రామాల నాయకులు,యువత, నాయకులు, కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పౌరు సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు.

# తుంగతుర్తి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు సరికొండ నరేందర

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట



రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇండ్లకు చేరగానే ఆనందంగా జరుపుకునే ఈ సంక్రాంతి పండుగ ప్రజలకు భోగిమంటలతో భోగభాగ్యాలు అష్టైశ్వర్యాలు ఆనందాలు కలిగించాలని మనసు పూర్తిగా కోరుకుంటూ భోగి మకర సంక్రాంతి కనుమ పండుగను పురస్కరించుకొని తుంగతుర్తి మండల ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరంలో అన్ని శుభాలే సమకూరాలని అనుకున్న పనులన్నీ నెరవేరాలని ఏడాది పొడుగునా ఇంటింటా సిరులు కాంతులు విలసిల్లి భోగభాగ్యాలు ఇచ్చే భోగి సరదాలు పంచె సంక్రాంతి వేడుకలు ప్రజలందరికీ ఆనందోత్సవాల మధ్య కుటుంబ సభ్యులతో జరుపుకోవాలి.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల



మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో దివంగత కళావతి, మాజీ ఎంపీ కాకా వెంకటస్వామి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ యువనాయకుడు గడ్డం వంశీ కృష్ణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన నానమ్మ కళావతి, తాతయ్య వెంకటస్వామి పేరు మీద జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ వెంటనే పూర్తిచేయాలి

## భీమారం మండల తహసిల్దార్ విశ్వంబర్



టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సమయపాలన పాటిస్తూ, ప్రజా పంపిణీ పూర్తి చేయాలని భీమారం మండల తహసిల్దార్ విశ్వంబర్ రేషన్ డీలర్లకు ఆదేశించారు. ఆదివారం మండల కేంద్రంలోని రేషన్ దుకాణాలను తనికీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాపుల్లోని రేషన్ నిల్వలతో పాటు స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వివిధ కారణాలతో ఈ నెల రేషన్ పంపిణీ ఆలస్యం అయినప్పటికీ వచ్చిన నిల్వలను లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలన్నారు. అందుకోసం పూర్తి స్థాయిలో పంపిణీ చేసేవిధంగా రేషన్ డీలర్లు సమయపాలన పాటిస్తూ, వచ్చే లబ్దిదారులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# కరివిరాలలో వాడల వాడల అయోధ్య రాముని తలంబ్రాలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - తుంగతుర్తి



తుంగతుర్తి మండలం కరివిరాల గ్రామంలో ఆదివారం అయోధ్య రాముని తలంబ్రాలు ఇంటింటి కి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జనవరి 22న భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అయోధ్య శ్రీరాముని ఆలయంలో చేయనున్నారు. ఈ సందర్భం గా కరివిరాల గ్రామంలో అయోధ్య గ్రామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తలంబ్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ దేవాలయ ప్రధాన అర్చకులు వాస్తు మాధవ్ (చెన్నబోయిన వెంకన్న) ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వేద ఆశీర్వచనాలు అందిస్తూ దీవిస్తూ తలంబ్రాలు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెలుగు వెంకన్న,బోనగిరి రవీందర్, వెలుగు వెంకన్న(పంతులు)వెలుగు వెంకన్న చిన్న,బోనగిరి రాజు, బోనగిరి సురేందర్, మొర రాజేందర్, మోర సురేష్, మోర మహేష్,వెలుగు రవి, కుక్కల సంజీవ, వెలుగు లక్ష్మణ్, బండారు శ్రీనివాస్,వెలుగు సంజీవ, మోర రమేష్, బోళ్ల అజయ్,వెలుగు నరేష్, వెలుగు శ్రీకాంత్, వెలుగు మధుసూదన్, నాగరాజు శ్రీరాముని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత్రికేయునికి ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి

మందమర్రి ప్రెస్ క్లబ్ సభ్యుడు, సీనియర్ పాత్రికేయుడు రహమత్ ఖాన్ తండ్రి 10వ రోజు కార్యక్రమం శనివారం వారి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 4వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వ్యక్తిగతంగా 4వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సలాముద్దీన్, ప్రధాన కార్యదర్శి గాండ్ల సంజీవ్, ప్రెస్ క్లబ్ సభ్యులు ఎండి హుస్సేన్, పల్లె సమ్మయ్య లు పాల్గొన్నారు.

# శ్రీ గోదా రంగనాథ స్వామి భక్తుల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట



శ్రీ పట్టాభి రామచంద్రయ్య ఆలయంలో కళ్యాణ మండపం భక్తుల ఆధ్వర్యంలో గోదాదేవి రంగనాథ ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు చివరిరోజు అత్యంత వైభవంగా శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కాటూరి రామాచార్యు దంపతుల నడుమ ఘనంగా నిర్వహించటం జరిగింది. సుధాకర్ రావు సుగుణ దంపతులు, పులుసు వెంకన్న సువర్ణ దంపతులు, స్వామి వారికి వస్త్రాలు సమర్పించారు. నెల రోజులపాటు నిర్వహించిన ధనుర్మాస ఉత్సవాల్లో భక్తులు ధన రూపేనా వస్తురుపేనా స్వామి వారి కైంకర్యానికి సమర్పించడం జరిగింది ఆండాళ్ గోష్టి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తలూరి రామ్మూర్తి మల్లీశ్వరి దంపతులు 10.000/- స్వామివారికి అందించారు. సామా వెంకన్న కృష్ణకుమారి, దంపతులు ప్రసాద వితరణ కైంకర్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్ రావు, బండారు దయాకర్, కాసం మల్లయ్య, వెంకటరామ నరసయ్య, ఆండాళ్ గోష్టి, సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎల్లంపేట గ్రామంలో ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షంతలు...!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట ఈనెల 22వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో అక్కడి నుంచి వచ్చిన అక్షింతలను మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం యల్లంపేట గ్రామంలో చత్రపతి శివాజి యూత్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలతో కలిసి ఆదివారం ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి అయోధ్య రాముడి అక్షంతలను. ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మరిపేడ మండల హిందూ పరిషత్ నాయకులు కుదురుపాక వేణు,అలవాలా రమేష్, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదిల్ పేట్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



## విజేతలకు బహుమతులు అందజేసిన మంచిర్యాల జిల్లా జడ్పీ ఛైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి

మందమర్రి మండలంలోని ఆదిల్ పేట్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల అంజి ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి హాజరై, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి బి రజిత, రెండవ బహుమతి ఆకుల మౌనిక, మూడవ బహుమతి బొక్కల భవాని లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదిల్ పెట్ సర్పంచ్ కొమురయ్య, నిలయ రామచందర్, నరసింగోజు తిరుపతి, గోదారి రాజేష్, ఆకుల పున్నం, వేల్పుల సునీల్, కొట్రంగి పున్నం, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 15-01-2024
4

# పాదుకలతో అయోధ్య నుండి తెలంగాణకు పాదయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



అయోధ్య భవ్య శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం, స్వామివారి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా తెలంగాణలో విశిష్టత కార్యక్రమం నిర్వహణకు ఏర్పాటుకు చిలుకూరు శివాలయం ప్రధాన అర్చకుడు శ్రీ రామదాసి సురేశ్ ఆత్మారాం మహరాజ్ సంకల్పించారు. ఇందులో భాగంగా ఆయన హైదరాబాద్ లో తయారు చేయించిన పాదుకలను తీసుకొని మరో 20 మంది శిష్య బృందంతో ఈనెల 6న అయోధ్యకు చేరుకున్నారు. ఈ పాదుకలకు అయోధ్యలోని భరత్కుండ్ సరోవరం వద్ద పూజలు నిర్వహించారు.

అనంతరం వాటిని తీసుకొని తెలంగాణకు పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అయోధ్య నుంచి 'టైమ్స్ ఆఫ్ వార్త' తో మాట్లాడుతూ తాను శిష్య బృందంతో కాలి నడకన, పాదుకలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. అయోధ్యలో రామ మందిరం ప్రారం భోత్సవం తేదీ ఈనెల 22 నాటికి వీటిని ఇటీవల తాను ప్రారంభించిన 'కొండగట్టు' గిరి ప్రదక్షిణ రహదారిలో ఓ పాదుకల జతను, బోధన్ పట్టణ శివారులోని నర్సాపూర్ దివ్యసంజీవనీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద మరో జత ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పాదయాత్ర నిరంతరంగా సాగుతోందని, జనవరి 22 నాటికి ఆయా స్థలాలకు చేరకుంటామని తెలిపారు. అయోధ్య రామమందిర నిర్మాణ విశిష్టతను తెలుపుతూ.. తెలంగాణ ప్రాంతంలో గుర్తుగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు.

# పెద్ద రామ మందిరం పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నగరం లోని పెద్ద రామ మందిరంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మొదట రాములవారిని దర్శించుకొని పూజ కార్యక్రమం అనంతరం గోకుల్ సేవ సమితి నిర్వహించిన గోపూజ కార్యక్రమంలో పాల్గొని గోమాత ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ నెల 22వ తేదీన అయోధ్య రామ మందిర పునః ప్రతిష్టపన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో దీపావళి జరుపున్నట్టే రామ జ్యోతులు వెలిగించాలని పిలుపునిచ్చారు. అక్కడ జై శ్రీ రామ్ అని గోడల పైన కొన్ని చోట్ల రాసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ఇల్లేందుల ప్రభాకర్, మఠం పవన్, రాజు, శంకర్, గోకుల్ సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు చేయూతనిస్తున్న భాగం సేవా ఫౌండేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలకు, క్రికెట్ క్రీడాకారులకు భాగం సేవా ఫౌండేషన్ వారు చేయూతనిస్తున్నారు. భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్నారై భాగం రాకేష్ సోదరుడు భాగం రాజేష్ ఆదివారం క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడలలో పాల్గొననున్న గోవిందాపురం ఏ క్రీడాకారులకు 15 టీ షర్టులను అందజేశారు. అంతేకాకుండా ముగ్గుల పోటీలకు భాగం సేవా ఫౌండేషన్ తరపున నగదు బహుమతిని అందజేయనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు క్రీడాకారుల మధ్య స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నారు. చదువులలో రాణిస్తూ ఆర్థికంగా వెనుకబడిన యువతకు సేవా ఫౌండేషన్ చేయూతనిస్తుందన్నారు. ఈ సేవ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే మండల వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలని చేపట్టడం అభినందనీయం. పలువురికి ఆదర్శంగా నిలిస్తున్న భాగం సేవా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను పలువురు అభినందిస్తున్నారు.

# ఢిల్లీని వణికించిన చలి..

**న్యూఢిల్లీ** : ఈ శీతాకాలంలో అతి చల్లని వాతావరణం ఆదివారం ఢిల్లీలో నమోదైంది. కనీస ఉష్ణోగ్రత 3.5 సెల్షియస్ డిగ్రీలకు పడిపోయింది. ఇక లోధీ రోడ్ ప్రాంతంలోనైతే 3.4 సెల్షియస్ డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయింది. ఢిల్లీ, ఎన్‌సిఆర్‌లోని చాలా ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మివేసింది. రోడ్డుపై పారదర్శకత సున్నా స్థాయికి తగ్గిపోయింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఢిల్లీకి రావలసిన సుమారు 22 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీ ఇందిరా గాంధీ అంతర్జాతీయ (ఐజిఐ) విమానాశ్రయంలో పలు విమాన సర్వీసులకూ దట్టమైన పొగమంచు కారణంగా అంతరాయం కలిగింది. 'ఉత్తరాదిలోని వాతావరణపరమైన సవాళ్ల కారణంగా మా విమాన సర్వీసులకు అంతరాయం వాటిల్లవచ్చు' అని ఇండిగో విమాన సంస్థ 'ఎక్స్'లో సూచించింది. ఉత్తరాదిలోని పలు ప్రాంతాలలో రానున్న మూడు నాలుగు రోజులలో దట్టమైన పొగమంచు, శీతగాలుల పరిస్థితులు తగ్గకపోవచ్చునని వాతావరణ శాఖ సూచించింది.

# రాష్ట్ర సాఫ్ట్ బాల్‌లో జిల్లా బాలికల జట్టుకు ఛాంపియన్షిప్

## తృతీయ స్థానం దక్కించుకున్న బాలుర జట్టు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





నిజామాబాద్ జిల్లా బాలికలు తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీని సొంతం చేసుకున్నారు. ఈనెల 12 నుంచి 14 వరకు సిద్దిపేట్ జిల్లా కొండపాకలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అండర్ 19 పోటీలలో జిల్లా బాలికల జట్టు ఫైనల్ మ్యాచ్ లో మహబూబ్నగర్ జట్టుపై 10–0 తో గెలుపొంది ప్రథమ స్థానం సాధించి ఛాంపియన్షిప్ ట్రాఫిని కైవసం చేసుకుంది. అదేవిధంగా మూడవ స్థానం కోసం జరిగిన మ్యాచ్లో బాలుర జట్టు వరంగల్ జట్టుపై 10 – 01 పరుగుల తేడాతో గెలిచి తృతీయ స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిద్దిపేట్ జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కైలాసం, టోర్నీ అబ్జర్వర్ నీరాజ రెడ్డి, నిజామాబాద్ జిల్లా సాఫ్ట్ బాల్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. అంతేకాకుండా అద్భుత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నారు. జిల్లా జట్లు అద్భుత ప్రతిభ ప్రదర్శించి విజేతలుగా నిలవడం పట్ల నిజామాబాద్ జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం. గంగాధర్ జట్లను అభినందించారు. ఈ జట్లకు కోచ్ మేనేజర్లుగా మర్కంటి గంగా మోహన్, సొప్పరి వినోద్, జ్యోత్స్న, రాజేందర్, గంగాధర్ వ్యవహరించారు.

### జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు వీరే

### బాలికల విభాగంలో

డి. సింధు (సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల ఆర్మూర్), నేహ శ్రీ, కే. మధు (సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల సుద్ధపల్లి), ఎం. ప్రణీత, ఎం. స్వప్న (సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల ధర్మారం), సాయి ప్రహర్షిక (సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల దోమకొండ).

### బాలుర విభాగంలో

ఏ. తిరుపతి (సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల ఉప్పల్వాయి),
శ్రావణ్ (సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల ఆర్మూర్).

# సంక్రాంతి పండుగ అందరు ఆనందోత్సవాలతో జరుపుకోవాలి

## సూర్యాపేట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట



ఈ సంక్రాంతి పండగ ప్రజలందరిలో ఆనందాలు, శుభాలు నింపడం తో భూదేవి ఆశీస్సులతో రైతుల గుమ్మిల్లో నిండైన ధాన్యపు సిరులతో కళకళలాడాలని,సూర్యాపేట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య సూర్యాపేట జిల్లా ప్రజలకు,రైతులకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి పండుగ ను జిల్లా ప్రజలు రైతులు, ఆనందోత్సవాలతో , ప్రశాంత వాతావణంలో జరుపుకోవాలని కోరారు. లిఈ సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులతో పాటు రైతుల ఇంట పాడి పంట సమృద్ధిగా ఉండాలని ఆ దేవుని వేడుకున్నారు.

# పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లు అందజేత

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం




పొంగులేటి స్వరాజ్యం, రాఘవ రెడ్డి (పీ ఎస్ ఆర్ ) చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పలువురు యువ క్రీడాకారులకు మంత్రి పొంగులేటి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి క్రికెట్ కిట్లను అందజేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఖమ్మం రూరల్ మండలం సాయి గణేష్ నగర్ లోని పాలేరు నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ మేరకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉభయ జిల్లాల సమగ్రాభివృద్ధికి విశేష కృషి చేయబోతున్నారని తెలిపారు. యువత దేశానికి వెన్నుముక అని, అందుకే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ కిట్లను పీ ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేసినట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీగోదా రంగనాథ స్వామి కళ్యాణం

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



ఖమ్మం నగరంలో రంగనాయకుల గుట్టపై కొలువై ఉన్న శ్రీ కారిగిరి లక్ష్మి రంగనాథ స్వామి (స్వయంభు)వారి దేవస్థానంలో ధనుర్మాస వ్రత సమప్తిలో భాగంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా కనుల పండుగగా జరిగింది. కల్యాణ క్రతువులో భాగంగా తోలుతూ విశ్వక్సేన ఆరాధన , పుణ్యానాచనం , మాంగళ్య ధారణ , అక్షత రోహణ , మాలల మార్పిడి కార్యక్రమంలో అర్చకుల నృత్యం , భక్తులను ఆకట్టుకున్నది. ఆలయ ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరా చార్యులు ప్రత్యక్ష పర్యవేక్షణలో బూరుగడ్డ వెంకటకృష్ణమాచార్యులు , ఆచార్య సందీప్ , అర్చక బృందం శాస్త్రోకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి – ఉపేందర్, శ్రీ రంగనాథ భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు


# ఇందూరు తిరుమలలో కన్నుల పండుగగా గోదా కళ్యాణం

## భక్తి పారవష్యంతో ఆడి పాడిన దిల్ రాజు

## ఆలరించిన భక్తి సంగీతామృత కార్యక్రమాలు

## భక్తి గీతాలు పాడిన ప్రముఖ సినీ, నేపథ్య గాయకులు సిద్దార్థ్ శాండిల్యాస, విజయ్ ఐలేని

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇందూరు తిరుమలలో శోభాయమానంగా కన్నుల పండుగగా శ్రీ గోదాదేవి కళ్యాణం జరిగింది. వేద పండితులు, అర్చక స్వాములు, సంపత్ కుమారాచార్య, రోహిత్ కుమారాచార్య శ్రీ గోదాదేవి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అశేషంగా పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం కోలాహలంగ మారింది. భక్తి పాటలపై ప్రముఖ నిర్మాత, ఆలయ కమిటీ ఛైర్మన్ దిల్ రాజు ఆడి పాడి చిందులేసారు. అందరిని భక్తి పారవశ్యంలో మునిగేట్టు చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నర్సింహా రెడ్డి దంపతులు, విజయ సింహారెడ్డి దంపతులు, దిల్ రాజు దంపతులు, నరాల సుధాకర్, నర్సారెడ్డి, రవిందర్ యాదవ్, లక్ష్మి, గంగారెడ్డి, సాయిలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్, జెసిఐ ఇందూర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



లయన్స్ క్లబ్ ఇందుర్, జెసిఐ ఇందూరు, జెసిఐ స్ఫూర్తి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్వాగర్డన్స్, ఇంద్రపూర్ కలనిలో ఉచిత గాలిపటాలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మినర్సయ్య, జెసిఐ ఇందూర్ అధ్యక్షుడు మనోజ్ కుమార్, స్ఫూర్తి అధ్యక్షుడు వజ్జ మహేందర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు విజయానంద్, జోన్ అధికారి నయన్, లావణ్య, ఉపాధ్యక్షురాలు నవనీత, సభ్యులు నిపున్, కోడూరు శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ టోర్నీలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

## ఉత్తమ అవార్డులు అందుకున్న రాణి, మమత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




జాతీయ సీనియర్ సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ లో జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. దీంతో జట్టు విజయం సాధించడమే కాకుండా వ్యక్తిగత అవార్డులను సైతం అందుకున్నారు. ఈ నెల 12 నుంచి 14 వరకు జనగాం జిల్లాలో జరిగిన సీనియర్ సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ పోటీలలో రాష్ట్ర జట్టు తరఫున జిల్లా క్రీడాకారులు బాలికల విభాగంలో జి. మమత, ఎల్. రాణి, ఎస్. సౌమ్యరాణి పాల్గొని రాష్ట్ర జట్టును గెలిపించి అగ్ర స్థానంలో నిలపడానికి కృషి చేశారు. అంతేకాకుండా అత్యద్భుత ప్రతిభ కనబరిచిన వారిలో ఎల్. రాణి ఉత్తమ పిక్చర్ గా, జి. మమత ఉత్తమ బ్యాటరీ గా ప్రత్యేక అవార్డులు అందుకున్నారు. అదేవిధంగా బాలుర విభాగంలో సెంథిల్, ప్రశాంత్, అఖిల్ వినయ్ పాల్గొని రాష్ట్ర జట్టును ద్వితీయ స్థానంలో నిలపడానికి కీలకపాత్ర పోషించి వ్యక్తిగత బహుమతులను సైతం అందుకున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ రాష్ట్ర జట్టుకు కోచ్ గా నరేష్ వ్యవహరించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
15-01-2024


# లాంగ్ డ్రైవ్‌కి వెళ్తున్నారా? హాలిడేస్ లో ఊరికి వెళ్తున్నారా?

**ఈ జాగ్రత్తలు పాటించండి:**

**సైబరాబాద్ సీఐ గోపగాని గురువయ్య గౌడ్**



**టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:**

లాంగ్ డ్రైవ్ కి వెళ్తున్నారా? హాలిడేస్ లో ఊరికి వెళ్తున్నారా? అయితే ఈ జాగ్రత్తలు పాటించండని సైబరాబాద్ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ అన్నారు. సిఐ మాట్లాడుతూ వీకెండ్ లో గాని, ఫెస్టివల్ హాలిడేస్ లో గాని లేదా మీ సొంత పనుల నిమిత్తం కార్లలో, బైక్ లపై ఇతర వాహనాలలో వివిధ ప్రాంతాలకు దూర ప్రయాణం చేసేవారు ఈ జాగ్రత్తలు తీసుకోవాన్నారు. అతివేగం, అలసట, నిద్ర లేకపోవడం, మద్యం మత్తులో బండి నడపడం, తెల్లవారుజామున ప్రయాణం, బండి కండిషన్లో లేకపోవడం ఇలా వివిధ కారణాలవల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఎక్కువ దూరం ప్రయాణించాలి కాబట్టి అనుభవం ఉన్న డ్రైవర్ ఉండాలి. అదే విధంగా స్పేర్ డ్రైవర్ ఉంటే ఇంకా మంచిది. ప్రయాణానికి ముందు బండి టైర్లు, లైట్లు, బ్రేకులు సరిగ్గా ఉన్నాయా లేదా చూసుకోవాలి. అదేవిధంగా బండి కండిషన్ కూడా చెక్ చేసుకోవాలి. తెల్లవారు జామున, రాత్రి సమయాల్లో అత్యవసరమైతే తప్ప ప్రయాణం చేయకపోవడమే మంచిదన్నారు. నిద్రమత్తు, అలసట అనిపిస్తే సరైన పార్కింగ్ ప్రదేశం ఉన్నచోట బండి ఆపి విశ్రాంతి తీసుకోవాలి. బండి బ్రేక్ డౌన్ అయితే.. రిఫ్లెక్టివ్ ట్రయాంగిల్ అమర్చి రిపేర్ చేసుకోవాలి. అదేవిధంగా స్పేర్ టైర్ ఉండేలా చూసుకోవాలన్నారు. కారులో వెళితే అందరూ తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలి. పిల్లలను ముందు సీట్లో స్టీరింగ్ కు దగ్గరగా కూర్చోబెట్టరాదు. ఎందుకంటే డ్రైవరు ఏకాగ్రత దెబ్బతినే అవకాశం ఉంది. బ్యాగులు మరియు ఇతర వస్తువులు కారులో రివర్ యు మిర్రర్ కు అడ్డంగా పెట్టకూడదు. ఎందుకంటే వెనుక నుండి వచ్చే వాహనాలు కనబడవు. దూర ప్రయాణాలకు బైక్ పై వెళ్లకపోవడమే మంచిది. ఒకవేళ తప్పనిసరి అయితే ఇద్దరే ప్రయాణించాలి. ఇద్దరు నాణ్యమైన హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ క్లిప్ కూడా పెట్టుకోవాలి. బ్యాగులు ఇతర వస్తువులు బైక్ హ్యాండిల్ కు తొలగించకూడదు. బండికి పక్కన కట్టకూడదు. పిల్లలను పెట్రోల్ ట్యాంక్ పై కూర్చోబెట్టరాదు. టర్నింగ్, మూలమలుపుల వద్ద జంక్షన్ లలో యూటర్న్ లలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని ప్రదేశాలు ఎట్టి పరిస్థితుల్లో కూడా ఓవర్ టేక్ చేయకూడదు. డ్రైవర్ తన దృష్టిని ప్రతిక్షణం రోడ్డుపైన, ట్రాఫిక్ పైన కేంద్రీకరించాలి. ఏదో ఆలోచిస్తూ పరధ్యానంలో ఉండి బండి నడపరాదు. డ్రైవింగ్ చేసే సమయంలో ఫోన్లో మాట్లాడవద్దు. పెద్దగా సౌండ్ పెట్టి పాటలు వినవద్దని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ప్రయాణం చేసేటప్పుడు సురక్షితంగా గమ్యం చేరుకోవాలని సీఐ గురువయ్య గౌడ్ సూచించారు.

# కూకట్ పల్లి ఆర్ టీసి డిపో లొ అంగరంగ వైభవం గా సంక్రాతి ముగ్గుల పోటీలు

**విజేతల కు బహుమతులు అందజేసిన....**

**డిప్యూటీ ఆర్ ఎం కవిత, డిఎం ఇషాక్ మహమ్మద్ బిన్...**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

టిఎస్ఆర్టిసీ కూకట్పల్లి డిపో వారు సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళా ఉద్యోగులకు రంగవల్లి పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీకి, ముఖ్య అతిథులుగా డిప్యూటీ ఆర్ ఎం కవిత , కూకట్పల్లి డిపో డిఎం ఇషాక్ మహమ్మద్ బిన్, సీఐ మేడం శ్రీలత, టిఐటి మేడం సావిత్రి, ఎస్ టి ఐ వేంకటేశం, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన ఉద్యోగులను వారు అభినందించారు. మొదటి బహుమతి కండక్టర్ గౌతమి, ద్వితీయ బహుమతి కండక్టర్ శైలజ, తృతీయ బహుమతి కండక్టర్ శోభా, కొంతమంది ని కన్సోలేషన్ కింద విజేతలుగా ప్రకటించి బహుమతులు అందజేశారు...

# స్నేహపూరి కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా గ్యార సాయిలు

**టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని స్నేహపురి కాలని అభివృద్ధి కమిటి అద్యక్షులు గా గ్యార సాయిలు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కామారెడ్డి పట్టణంలోని స్నేహపురి కాలంలో గల స్నేహపూరి కాలనీ పార్క్ అభివృద్ధి కమిటీ కాలనీవాసులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసారు. పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీని 35 మందితో ఎన్నుకున్నారు. స్నేహపూరి కాలనీ పార్క్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గ్యార సాయిలు, ఉపాధ్యక్షులు బెజ్జంకి నాగేందర్, మహమ్మద్ సాహెబ్ బాబు, ప్రధాన కార్యదర్శి బింగి బాల్ రాజు, సంయుక్త కార్యదర్శి లోలం శ్రీనివాస్, గోరిటాల ప్రకాష్, కోశాధికారి తాటిపల్లి రమేష్, జాయింట్ కోశాధికారి బందెల మారుతి, కార్యవర్గ సభ్యులు రాజిరెడ్డి, సంతోష్, మలహరి, కిరణ్ రెడ్డి, విజయ్ కాంత్, సలహాదారులు జీవన్ రెడ్డి, బాలకిషన్, బాలరాజు, ఎల్లయ్య, దశరథ్ రెడ్డి, అర్జున్ రావు, కన్నెరాం, శ్రీనివాస్ గౌడ్, శంకర్, సంతోష్, రామ్ రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# కెపిహెచ్ బి సిఐ వెంకన్నకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన చిట్టాల సత్తిబాబు



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కెపీహెచ్ బి డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ బిజినెస్ సెల్ అధ్యక్షుడు చిట్టాల సత్తిబాబు కెపిహెచ్ బి పోలీస్ స్టేషన్ నూతన సిఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన వెంకన్నను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిట్టాల సత్తిబాబు మాట్లాడుతూ ప్రతి ఇంట ఇంటిల్లిపాదీ సకల భోగాలతో ఎంతో ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ అందరికి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీ నాయుడు, అనిల్ తదితరులు పాల్గొన్నారు...

# బజరంగ్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటి ఏర్పాటు

**టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ కేంద్రంలో బి ఎం ఎస్ ఆటో యూనియన్ అనుబంధ బజరంగ్ ఆటో డ్రైవర్ వెల్ఫర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిపిటీ ఎం ఎం జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి, బి ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిపిటి ఎం ఎం దక్షిణ రాష్ట్రాల ఇన్చార్జులు, సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు బి ఎం ఎస్ నిరంతరం పనిచేస్తుందని, ఆటో డ్రైవర్లు ఎవరు కూడా ఆందోళన చెందొద్దని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటోడ్రైవర్లపై చిన్న చూపు చూడొద్దని రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అన్యాయం చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమును ఏర్పాటుచేసి ఆటో డ్రైవర్ల కడుపు కోతకు తీసుకురావడం జరిగిందని, ఆటో డ్రైవర్ల కుటుంబాలు ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆటో డ్రైవర్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తగిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేశారు. కామారెడ్డి జిల్లా బిఎంఎస్ ఆటో యూనియన్ అధ్యక్షులుగా వి సురేందర్ రావు, ఉపాధ్యక్షులుగా బుగ్గ రాములు, బీరప్ప యాదవ్, అలుగునూరి మహేందర్, శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాజేందర్, కార్య దర్శులు బాలరాజు, సిద్ది రాములు, సాయిలు, కార్య దర్శి గడ్డం బాలయ్య, కోశాధికారి పైడి శ్రీనివాస్, కార్యాలయ కార్యదర్శి వడ్ల జీవనలను నూతన కమిటలుగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కా రవి, అనిల్ కుమార్, మహేందర్, అనిల్, దశరథం, నారాయణ, విజయ్ కుమార్, వివిధ ఆటోల డైవర్లు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ లొ మషాల్లాహ్ అల్లాహ్ చికెన్ మటన్ షాప్ ను ప్రారంభించిన

**కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సతీమణి సౌందర్య గౌడ్....**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ లో నూతనంగా ప్రారంభించిన మషాల్లాహ్ అల్లాహ్ చికెన్ మటన్ మార్కెట్ షాప్ ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సతీమణి దొడ్ల సౌందర్య గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజిన్ గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, షాప్ యాజమాన్యం ఎండి వాజిద్, రషీద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు షౌకత్ అలీ మున్నా, ముజీబ్, బాలస్వామి, యాదగిరి, ఖాజా మియా, మహేష్, గణిత, చిన్న ఖాజా, ఫణి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ లీడర్ తెల్ల హరికృష్ణ

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రజ లందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్య కాలమన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంప దలతో, భోగ భాగ్యాలతో తుల తూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపు కోవా లన్నారు. భాగ్యాలనిచ్చే భోగి సర దాల నిచ్చే సంక్రాంతి కమ్మని కనుమ కొత్త సంవ త్సరంలో కొత్త వెలుగులను నింపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, బీసీ సమాజ్ జర్నలిస్టు ఫోరం స భ్యులు, మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ కోరుకున్నారు...

# సంక్రాంతి పండుగ సందర్భముగా కట్టా వారి సేవా కేంద్రం ఆధ్వర్యంలో

**చిన్నారులకు ఉచితముగా గాలిపటాలను పంపిణీ...**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

సంక్రాంతి పండుగ సందర్భముగా కట్టా వారి సేవా కేంద్రం ఆధ్వర్యంలో బీజేపీ రఘురామ్ సౌజన్యంతో కేపిహెచ్ బి కాలనీ 3వ ఫేస్ రమ్య గ్రౌండ్ ఎదురుగా కట్టా వారి సేవా కేంద్రం వద్ద చిన్నారులకు ఉచితముగా గాలిపటాలను పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భముగా కట్టా వారి సేవా కేంద్రం నిర్వాహకులు కట్టా నరసింగరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కాలనీలో ఉన్న చిన్నారులకు ఉచితముగా గాలిపటాలను పంపిణీ చేయడం ఆనవాయితీగా తీసుకున్నామని ఈ సంవత్సరం కూడా చిన్నారులు అధిక సంఖ్యలో వచ్చి తీసుకున్నారని మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలకనుగుణంగా సంక్రాంతి పండుగ రోజుల్లో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా హోలాహలంగా గాలిపటాలను ఎగరేస్తూ ఆనందిస్తూ ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్, కట్టా సృజన్ తేజ, సునీల్ సాయి, ఇనంపూడి శివ సత్యనారాయణ, అత్తోట శివరామకుమార్, గునూపూరు కామేశ్వరరావు, మావుటూరు షణ్ముఖ శర్మ తదితరులు పాల్గొన్నారు...

# గోదాదేవి -రంగ ధామ కళ్యాణం లో పాల్గొన్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు



**టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలోని తెలంగాణ తిరుమల దేవస్థానం ( టీటీడీ ) లో ఆదివారం జరిగిన గోధాదేవి-రంగధామ కళ్యాణంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ శాసన సభాపతి, అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి - పుష్ప దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పోచారం శంబురెడ్డి దంపతులతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు. తదితరులు,పాల్గొన్నారు.

# మున్నూరు కాపు వీర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



బస్వాపూర్ గ్రామ మున్నూరు కాపు వీర సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అద్దంకి నర్సింలు, ఉపాధ్యక్షులుగా వీర భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా వీర రమేష్, కార్యదర్శిగా వీర సురేష్, కోశాధికారిగా అద్దంకి స్వామి, అదనపు కోశాధికారిగా వీర సిద్ధరాములుఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గానికి నేటి నుంచి పూర్తి బాధ్యలు అప్పగించి, లావాదేవీల వివరాలు అందించారు.

# గొందళి సమాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జగదీశ్వర్ గౌడ్

**ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు..జగదీశ్వర్ గౌడ్...**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

గొందళి సమాజ్ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ ఆదివారం ఆవిష్కరించారు. గొండళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏక్ నాథ్ దుస్గే ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ పాత సంవత్సరం జ్ఞాపకాలకు వీడ్కోలు పలికి నూతన సంవత్సర స్వాగతం పలుకుతూ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొందళి సమాజ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పాక యాదగిరి, ముకయ్య, బస్సు రాము, వెంకటేష్ (దాన్), వెంకటేష్ యాదవ్, గొందళి సమాజ్ సంఘం సభ్యులు పి.సంజయ్, జి.దత్తు రావు ఏ.భగవాన్, జి.దత్తు, పి.దత్తాత్రేయ, జి.అనిల్, శేష.సాయి, అంబదాస్ నితీష్ బాల్బిమ్, పందరి, తదితరులు పాల్గొన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
15-01-2024


## సంగం తండాలో ముగ్గుల పోటీలు...



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురేళ్లబాద్ మండలంలోని సంగం తండాలో సంక్రాంతి పండగ సందర్భంగా ఎప్పుడు లేని విదంగా తండాలో తొలి సరిగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. తండా నాయకులు అందరూ కలిసి ఈ కార్యక్రమన్నీ తండా లోని జగదాంబ సేవాలాల్ మహరాజ్ మందిరం దగ్గర అడపిల్లలందరు అధిక సంఖ్యలో పాల్గొని తండా మొత్తంలో తొలిసారి సంక్రాంతి పండగ అంటే ఇలా ఉండాలి అని అనుకునేల పోట పోటీ గా ముగ్గులు గీయడం జరిగింది . ముగ్గుల్లో సంక్రాంతి పండుగ ఉట్టిపడే విదంగా ,పిల్లలు గాలి పటాలు ఎగిరేసేటప్పుడు ప్రమాదాలు జగకుండా తమ తల్లిదండ్రులు కంటికి రెప్పలగా కాపాడుకోవాలి అనే విదంగా ముగ్గులతో వివరించారు . పోటీల్లో పాల్గొన్న విజేతలకు నగదు బహుమతిని అందజేశారు తండా పెద్దలు.ఈ కార్యక్రమంలో తండా నాయకులు,పాకిరా నాయక్,చందర్ నాయక్,రాములు నాయక్,దూప్ సింగ్,శ్రీచంద్,గొల్ల కిషన్,చందర్,భీమ్ సింగ్,సునీల్ రాథోడ్,హిరు, బిబియా నాయక్,వినోద్,శంకర్, తదితరులు, పాల్గొన్నారు.

## బోర్లం గ్రామం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

అంబేద్కర్ సంఘం బోర్లంఆధ్వర్యంలో భోగి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వ హించడం జరిగింది. గెలుపొందిన విజేతలకు నగదు రూపాయలతో పాటు జ్ఞాపకం అంద జేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సర్ల శ్రీనివాస్ రెడ్డి,ఎంపిటిసి సభ్యురాలు శ్రావణి దేవే ందర్ రెడ్డి,నల్లోలసాయిలు,మాజీ అధ్యక్షులు విటల్(బ్యాంక్),అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శిమొన్నే చెక్కరి అనిల్,కుమార్,అంబేద్కర్ సంఘం సభ్యులు కల్లూరి రాజాం ,నల్లోల భాస్కర్, ఉపాధ్యక్షులు దొంతుల వినయ్,అంగన్వాడి టీచర్ పద్మ, నాగ రాజు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు,తదితరులు, పాల్గొన్నారు.

## నేడే అయ్యప్ప ఆలయంలోప్రొజెక్టర్ ద్వారా భక్తులకు మకర జ్యోతి దర్శనం

టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అయ్యప్ప ఆలయం ప్రాంగణంలో సోమవారం మకర జ్యోతి దర్శనార్థం లో భాగంగా సాయంత్రం 6:45 నిమిషాలకు భక్తుల దర్శనార్థం కోసంమకర జ్యోతి దర్శనం ప్రొజెక్టర్ ద్వారా జ్యోతి దర్శనంఏర్పాటు ఆలయంలోచేస్తున్నాము అని ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శబరిమలై వెళ్లి వచ్చిన స్వాములు, అమ్మ స్వాములు,భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి శబరిమల శబరీష్యుడు జ్యోతి రూపేనా దర్శనం భాగ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ జ్యోతి దర్శనం చేసుకుని,ఆ స్వామి దివ్య ఆశీస్సులు పొందాలని అయ్యప్ప ఆలయ కమిటీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను అని పేర్కొన్నారు. అలాగే సాయంత్రము అల్పాహారం కూడా ఏర్పాటు చేస్తున్నాము అని పేర్కొన్నారు. అల్పారదాత వాన్ కారు ఉమేష్ పాదయాత్ర గురుస్వామి ఆర్థిక సౌజన్యంతో ప్రతి సంవత్సరం మాదిగ ఈ సంవత్సరం కూడా అల్పాహారంపెడుతున్నాడు అని ఆయన పేర్కొన్నారు. 30 మంది గురు స్వాములు సాయంత్రం జ్యోతి అయిన తర్వాత అల్పారమైన తర్వాత ఇరుముళ్లతోటి శబరిమలై బయలుదేరుతున్నారుఅని పేర్కొన్నారు. అమ్మ స్వాములు, శబరిమలై వెళ్ళొచ్చిన స్వాములు, పాదయాత్ర వెళ్లొచ్చిన స్వాములు, అందరూ కలిసి ఊరేగింపుగా శబరిమలైకి వెళ్లే స్వాములను వీడ్కోలు పలకడానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

## ఆనంద భరిత వాతావరణం లో ఉత్కంఠంగా కొనసాగుతున్న ఈ. ఆర్. ఆర్. క్రికెట్ టోర్నమెంట్




టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ప్రారంభమైన ఈ ఆర్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ రెండవ రోజు ఆయన ఆదివారం సైతం ఆనందభరిత వాతావరణంలో ఉత్కంఠ భరితంగా కొనసాగింది.క్రికెట్ క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువకుల, అరుపులు కేరింతల నడుమ ప్రశాంత వాతావరణంలో ఈ ఆర్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతుంది. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, కొత్తకొండ భాస్కర్ తో పాటు, చందూర్ మండల వైస్ ఎంపీపీ దశ గౌడ్, మాసాని అనిల్ రెడ్డి తో పాటు నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ ముఖ్య నాయకులు మాసాని శేఖర్ రెడ్డి, అఫ్రోజ్, కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ సోషల్ మీడియా ఇంచార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్ తోపాటు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# సరికొత్త భారతాన్ని నిర్మించడమే రాహుల్ లక్ష్యం.

### జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల్లు దుర్గా ప్రసాద్, జావేద్

### భారత్ జోడో న్యాయ యాత్రకు సంఘీభావంగా కాంగ్రెస్ కార్యాలయం నుండి జెడ్పీ సెంటర్ అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం




సరికొత్త భారతాన్ని నిర్మించడమే రాహుల్ గాంధీ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గ ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు అన్నారు. రాహుల్ గాంధీ ప్రారంభించిన భారత్ జోడో న్యాయ యాత్ర కు సంఘీభావంగా నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా లో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం రెడ్డి భవనం నుండి జడ్పీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ దేశ సమగ్రత సమైక్యత కోసం రాహుల్ గాంధీ పరితపిస్తున్నారని అప్రజాస్వామిక పాలనలో మగ్గుతున్న దేశాన్ని కాపాడేందుకు కష్ట పడుతున్నారని తెలిపారు. ఏడాదిన్నర కిందట కన్యాకుమారి నుంచి భారత్ జోడో యాత్ర పేరుతో పాదయాత్రను చేశారు. ఈ సమయంలో అ వర్గాల ప్రజలను ఆయన కలుసుకున్నారు. తాజాగా, మళ్లీ భారత్ జోడో న్యాయ్ యాత్ర పేరుతో మళ్లీ ప్రజల మధ్యకు వస్తున్నారని తెలిపారు. రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతంగా ముగించాలని జిల్లా కాంగ్రెస్ తరపున కోరుతున్నట్టు తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ... పేదలు ఆత్మగౌరవం కోల్పోయారని, నిరుద్యోగంతో యువత కలలు కలగానే మిగిలి పోయాయని మహిళలు తమకు దక్కాల్సిన గౌరవం కోసం తహతహలాడుతున్నారని అన్నారు. అలాగే, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా రెజ్లర్ల నిరసన, కోవిడ్ సమయంలో పెద్ద ఎత్తున దహన సంస్కారాలు, పార్లమెంట్లో ఎంపీలు తమ సస్పెన్షన్కు వ్యతిరేకంగా నిరసన తెలిపటం లాంటి సంఘటనలు చాలా జరిగాయన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన సమాచార హక్కు, విద్యాహక్కు చట్టాలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి ప్రతిష్ఠాత్మక చట్టాలకు పాతర వేసి ఎన్డీఏ ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు దేశ సంపదను దోచి పెడుతోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశానికి వేసిన సంకెళ్లు తొలగి పోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు , ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా , మహిళా కాంగ్రెస్, మైనారిటి, సేవాదళ్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్,కార్పొరేటర్ల మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మిక్కిలినేని మంజుల,కమర్తపు మురళి, మిక్కిలినేని నరేందర్,పల్లెబోయిన భారతిచంద్రం, షేక్ నాగుల్ మీరా, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, వడ్డేబోయిన నరసింహరావు, వడ్డేబోయిన శంకర్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,రషీద్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,వాసిం,ఏలూరి రవికుమార్,కొట్టెముక్కల నాగేశ్వరరావు,రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజి, నగర ఐ ఎన్ టి యు ౭, ఓ బి సి అధ్యక్షులు నరాల నరేష్, బాణాల లక్ష్మణ్,నగర కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటయ్య, కాలంగి కనకరాజుసంపటం నరసింహరావు, దొన్వాన్ వెం కట్రావు,నుకారాపు వేంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ రెహమాన్,జ్యోతి, దామా స్వరూప, సుగుణ, తవిడబోయిన రవి, ముజా హిద్దిన్,షేక్ జాని మియా,మియా భాయ్, మహమూద్, జెర్రి పోతుల అంజని కుమార్,బోయిన వేణు, సుదర్శన్,ఉన్నం రాజ శేఖర్, బీరెడ్డి రమేశ్, రమేష్,పర్వత శ్రీనివాస్,గడ్డికొప్పుల ఆనందరావు, కందుల శ్రీను,కొలి పొంగు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా

టైమ్స్ అఫ్ వార్త - మెదక్



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలందరికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ భోగి, కనుమ, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాతి పండగ అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా వుండే సమయమని మూడు రోజులపాటు ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. ఆడపడుచు లు రంగు రంగుల ముగ్గులతో సంతోషంగా జరుపుకుంటారని, పిల్లలు గాలి పటాలతో సంతోషంగా ఆడుకుంటారని, కుటుంబ సభ్యుల ందరు గతాన్ని మర్చిపోయి సుఖ సంతోషాలతో పండగ జరుపుకోవాలని అన్నారు. పిల్లలు గాలి పటాలు ఎగుర వేసేటపుడు జాగ్రత్త వహించాలని ఆయన కోరారు.

## పెద్ద మల్లారెడ్డి లో వీధి కుక్కల బెడద

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్





బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో వీధి కుక్కల బెడదవల్ల గ్రామస్తులు ముఖ్యంగా గొర్రె మేకలు పెంపకం దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో వీధి కుక్కలు వాహన దారులపై దాడి చేయడంతో పాటుగా చిన్నపిల్లలుగొర్రె మేకలపై దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్న ఘటనలు ఎక్కువవయ్యాయి. కావున గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు స్పందించి కుక్కలు బెడద ను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బాన్సువాడ లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన పిసిసి డెలికేట్ వెంకట్రామిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని రాజారాం దుబ్బ కాలనీలో ఆదివారం మదన్ మోహన్ రావు లాంగ్ బౌండ్రి క్రికెట్ టోర్నమెంట్ ను టిపిసిసి డెలికేట్ వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తేడాస్పూర్తితో ఆడాలని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోన్యాయవాది లక్ష్మీనారాయణమూర్తి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా,మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## భోగి, కనుమ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఆర్ పి ఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి ఆరిఫ్ బాబా



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి నియోజక వర్గం ప్రజలు జిల్లా ప్రజలు సంతోషంగా బోగి, కనుమ సంక్రాంతి పండుగ జరుపు కోవాలని,జిల్లా ప్రజలందరికీ ఆర్ పి ఐ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి ఆరిఫ్ బాబా శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కామారెడ్డి నూతన పట్టణ సి ఐ గా బాధ్యతలు స్వీ కరించిన చంద్ర శేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి,పుష్ప గుచ్ఛం అందజేశారు.

## మాజీ మంత్రి వర్యులు షబ్బీర్ అలీ ని కలిసిన నీలం రమేష్

### వైఎస్ షర్మిల కుమారుడు రాజారెడ్డి వివాహ పత్రిక అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



వైఎస్ఆర్ ఆత్మీయ సహచరులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ నివాసం లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూతురు వైఎస్ షర్మిల కుమారుడు రాజారెడ్డి వివాహ వేడుకకు ప్రత్యేక ఆహ్వానం నీలం రమేష్ ఆదివారం అందజేసారు.

## మెదక్ నియోజక వర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి

టైమ్స్ అఫ్ వార్త నిజాంపేట్ - మెదక్



మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం బీజేపీ ఎమ్మెల్యే గా పోటీ చేసిన పంజా విజయకుమార్ ఆదివారం మెదక్ నియోజకవర్గ ప్రజలకు నిజాంపేట్ మండల ప్రజలకు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పల్లెల్లో ప్రతి ఇంట భోగి మంటల వెలుగులు, భోగ భాగ్యాలను నింపాలని, ఇంటిల్లిపాది ఎంతో ఆనందంగా పండుగా జరుపుకోవాలని ఆకాంకిస్తూ అందరు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ప్రజలను కోరారు.

## సంతోషంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలి

టైమ్స్ అఫ్ వార్త మెదక్



మెదక్ జిల్లా కేంద్రంలో 19 వార్డు కౌన్సిలర్ జయ రాజు మెదక్ జిల్లా ప్రజలకు, వార్డు ప్రజలకు సంక్రాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగ సందర్బంగా కౌన్సిలర్ జయ రాజు మాట్లాడుతూ ఈ మూడు రోజుల పండగను పిల్లలు కుటుంబ సభ్యులు కలిసి సుఖ సంతోషాలతో భోగి, కనుమ, సంక్రాతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, పిల్లలు గాలి పటాలు బంగ్లాలపై నుండి ఎగురావేసే సమయంలో తల్లి, దండ్రులు దగ్గరుండి గమనించాలని, విద్యుత్ తీగలు లేకుండా చూసుకోవాలని, సంక్రాతి పండగని కుటుంబ సభ్యులందరు సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
15-01-2024
7

## కుటుంబ సభ్యులు రక్తదానానికి ముందుకు రావాలి

**అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్ కు ఓ నెగటివ్ రక్తం అందజేత**

**ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

**53 వ సారి రక్త దానం చేసిన కిరణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో రాజు (48) రక్తహీనతతో బాధపడుతున్నడంతో వారికి కావలసిన రక్తం ఓ నెగిటివ్ రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు కిరణ్ మానవతా దృక్పథంతో స్పందించి 53 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007లో కామారెడ్డి రక్తదాతల సమూహం ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావలసిన రక్తం దొరకక ఇబ్బందులు పడకూడదని మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందని, పేషంట్ కుటుంబ సభ్యులు రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు. ప్రస్తుతం సమాజంలో రక్తదానంపై అవగాహన పెరిగిందని, చాలామంది యువకులు సంవత్సరానికి 4 సార్లు రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. 53 వ సారి రక్తదానం చేసిన కిరణ్ కు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ డివిజన్ సెక్రెటరీ, కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జమీల్, టెక్నీషియన్లు జీవన్, వెంకటేష్, సంపత్ లు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు మంత్రి తుమ్మల

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



తెలంగాణా రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర వ్యవసాయ , సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పరవదినాన ప్రజలంతా పాడి, పంటలతో, సుఖ, శాంతులతో, ఆయురారగ్యాలతో సంతోషంగా జీవించాలని ఒక ప్రకటనలో కోరారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



తెలంగాణ ప్రజలకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంక్రాంతి శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. భోగీ, సంక్రాంతి, కనుమ ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. త్వరలోనే తాము ప్రకటించిన ఆరు గ్యారంటీలను వంద శాతం అమలు చేస్తామని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి వేడుకల్లో తొలిరోజు ఆదివారం భోగి వేడుకలను తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకోవడం ఆనందగా ఉందని పేరొన్నారు.

## హత్యా రాజకీయాలు చెల్లవు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా రాజకీయ కక్షలు, హత్య రాజకీయాలు ప్రారంభమయ్యాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ కార్యకర్తలపైన దాడులు చేస్తే ఊరుకునేదే లేదని హెచ్చరించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ మొత్తం అండగా ఉంటుందని తెలిపారు. ఆదివారం నాగర్‌కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లి గ్రామంలో డిసెంబర్ 29న కాంగ్రెస్ నాయకుల చేతుల్లో దారుణ హత్యకు గురైన బిఆర్ఎస్ కార్యకర్త, రిటైర్డ్ ఆర్మీ జవాన్ చిక్కేపల్లి మల్లేష్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి,మాజీ ఎంఎల్ఎలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎంఎల్ఎ సంజయ్, ఎంఎల్‌సి శంభీపూర్ రాజు తదితరులు పరామర్శించారు. మల్లేష్ కుటుంబానికి అండగా ఉంటాయని కెటిఆర్, పార్టీ నాయకులు భరోసా ఇచ్చారు. మల్లేష్ చిత్రపటానికి కెటిఆర్ పూల మాలవేసి నివాళులర్పించి మల్లేష్ భార్యా పిల్లలు, కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని ఇచ్చారు. మల్లేష్ పిల్లల పూర్తి బాధ్యతను పార్టీ తీసుకుంటుందని కెటిఆర్ తెలిపారు. మల్లేష్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున కెటిఆర్ రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. రిటైర్డ్ ఆర్మీ జవాన్ మల్లేష్ అహర్నిశలు పార్టీ గెలుపు కోసం పనిచేశారని, బిఆర్ఎస్ ఒక నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయిందని కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

### మేము ఎప్పుడూ సంస్కృతిని ప్రోత్సహించలేదు

తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎప్పుడు రాజకీయ హత్యలు జరగలేదని, కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎప్పుడూ లేని విధంగా రాజకీయ ప్రత్యర్థులు, రాజకీయ కక్షతో మల్లేష్‌ను హత్య చేశారని కెటిఆర్ పేర్కొన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, కానీ ఈ విధంగా హత్యలు చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ రకమైన హత్యలు, హింసా సంస్కృతి మంచిది కాదని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావుకి విజ్ఞప్తి చేశారు.తాము గతంలో పదేళ్లు ప్రభుత్వంలో ఉన్నా, 10 ఏళ్లలో ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త మీద గాని, కాంగ్రెస్ నాయకుల మీద దాడులకు తెగబడలేదని, ఇట్లాంటి సంస్కృతిని ప్రోత్సహించలేదని చెప్పారు. తాము కూడా కాంగ్రెస్ పార్టీ మాదిరే, ఈ దురదృష్ట సంస్కృతిని ప్రోత్సహించి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో ఆలోచించాలని కెటిఆర్ అన్నారు.

### కార్యకర్తలపై ఈగ వాలిన పార్టీ మొత్తం తరలివస్తుంది

ప్రభుత్వంలో ఎవరు ఉన్నా ఇలాంటి దుర్మార్గమైన నేరానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మల్లేష్ కుటుంబానికి న్యాయం జరగాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతో మల్లేష్‌ను హత్య చేసి దానికి భూ తగాదాల అంశాన్ని జోడించే ప్రయత్నాన్ని చేస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంలో ప్రభుత్వం పక్షపాతం లేకుండా విచారణ జరిపించాలని కోరారు. నేరస్తులకు సంబంధించిన కాల్ రికార్డుల వంటి కీలకమైన వివరాలన్నింటినీ ప్రజల ముందు ఉంచాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో డిజిపి స్వయంగా చొరవ తీసుకొని నిష్పాక్షికంగా విచారణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై ఈగ వాలిన పార్టీ మొత్తం తరలివస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తకు, వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని కెటిఆర్ భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తల పైన దాడులు చేస్తే ఊరుకునేదే లేదని హెచ్చరించారు. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రారంభమైన ఈ హత్య రాజకీయాలను, రాజకీయ హింస సంస్కృతిని మీడియా ప్రజల ముందు ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి హత్య రాజకీయాలకు పాల్పడితే ప్రజలు తిరగబడతారన్న విషయం కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకోవాలని కెటిఆర్ అన్నారు.

## 25 ఏళ్లుగా సాంప్రదాయాలను కొనసాగించడం అభినందనీయం

**మధిర సేవాసమితి రంగవల్లుల పోటీలు**

**బహుమతులు అందజేసిన డాక్టర్ వాసిరెడ్డి , పువ్వాళ్ల**

టైమ్స్ అఫ్ వార్త - మధిర









తెలుగు సాంప్రదాయాలను సంస్కృతిని భావితరాలకు అందించేందుకు కృషి చేయడం, దిశగా 25 ఏళ్లుగా రంగవల్లుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్ అన్నారు. మధిర పట్టణంలోని ఆజాద్ రోడ్ లో మధిర సేవాసమితి ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు తొలుత రంగవల్లుల పోటీలలో ప్రతిభ కనపర్చిన మహిళలకు ప్రధమ ద్వితీయ తృతీయ చతుర్ధ బహుమతులను, పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక సభ్యురాలికి ప్రోత్సాహక బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవా సమితి ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలతో పాటు ఇటువంటి సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నేటి సాంకేతిక యుగంలో మహిళలు పెద్ద ఎత్తున రంగవల్లులను వేసేందుకు పోటీ పడడం గర్వించదగిన అంశమన్నారు.

### విజేతలు వీరే:

1వ బహుమతి యశోద
2వ బహుమతి మళ్ళ సత్యవాణి
3వ శ్రీ రామోజు రమాదేవి
4వ గడ్డమనుగు రజినీ
5వబహుమతిని.బి.త్రివేణి గెలుచుకున్నారు. అలాగే 10 కన్సోలేషన్ ప్రైజులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు పల్ల పోతు ప్రసాదరావు, ఉపాధ్యక్షుడు కోమటిది శ్రీనివాసరావు, కార్యదర్శి కాశి విశ్వేశ్వరరావు, అతిథులు సూరంశెట్టి కిషోర్, పాటిబండ్ల సత్యంబాబు, చావా వేణుబాబు కర్ణాటక బాలరాజు, కౌన్సిలర్లు కోనధని కుమార్, వంకాయలపాటి నాగేశ్వరరావు, జువారి సిమెంటు డీలర్ దివ్యశ్రీ ట్రేడర్స్ అధినేత నాళ్ల శ్రీనివాసరావు, ప్రతినిధులు జి. సంతోష్ కుమార్, ప్రమోద్, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ శోభన్ బాబు, తిలక్ బాబు, సమితి సభ్యులు జహంగీర్ కోమటి సుధాకర్, నవీన్ కుమార్ నాతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మోడీ పిలుపు మేరకు రామ మందిర ప్రతిష్ట సమయానికి అన్ని దేవాలయాలు శుభ్రం చెయ్యండి

**ఖిల్లా బజార్లో గల శ్రీదేవి భూదేవి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని శుభ్రం చేస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులు.**


టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



ఖమ్మం నగరంలోని ఖిల్లా బజార్లో గల శ్రీదేవి భూదేవి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అయోధ్య రామ మందిర ప్రతిష్ట జరుగుతున్న శుభ సమయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుని అనుసరించి నరసింహస్వామి దేవాలయమును భారతీయ జనతా పార్టీ నాయకులు గుడిలో ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించి స్వచ్ఛ జలములతో కడిగి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్ పాల్గొని మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు సందర్భంగా శుభ్రం చేయడం జరుగుతుందని లక్నో లోని ఒక దేవాలయంలో ప్రధాని మోడీ శుభ్రం చేయడం ప్రారంభించారని వారిని ఆదర్శంగా తీసుకొని ఖమ్మం నగరంలో కూడా దేవాలయాలు శుభ్రం చేయడం జరుగుతున్నదన్నారు. ప్రతి ఒక్కరు కూడా అందుబాటులో ఉన్న దేవాలయాలను శుభ్రం చేయడానికి పూలుకోవాలన్నారు. రామ మందిర ప్రతిష్ట సమయానికి అన్ని దేవాలయాలు శుభ్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ , జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి మంద సరస్వతి , భారతీయ జనతా పార్టీ నాయకులు బండారు శ్రీనివాసరావు , ఆకుల మురళి , పాపని , నాగ , పసుమర్తి సంతోష్ , ఓబీసీ నాయకులు ఊరుకొండ ఖాదర్ , లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ భక్తమండలి అధ్యక్షురాలు శ్రీమతి చౌడవరపు సరోజినీ దేవి , ఆకుల ఉమా , మంజుల , భవాని , గుమాన్సింగ్ , సీనియర్ నాయకులు దాసరి మధుసూదన్ రావు , పాశం శ్రీనివాస్ రెడ్డి , ఈగల రాజు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవాలయ పరిసరాల్లో వ్యర్థ పదార్థాలు తొలగించి నీటితో శుభ్రంగా కడిగి రంగవల్లులు వేసి దేవాలయాల సుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజి మంత్రి పువ్వాడ

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా తెలుగు ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడి అశీసులతో ప్రజలందరికి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రాణాలు తీసిన పతంగులు

**మాంజా దారం మెడకు చుట్టుకొని సైనికుడు మృతి**

**భవనంపై నుంచి పడి మరో యువకుడు దుర్మరణం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



హైదరాబాద్‌లో దారుణ ఘటనలు చోటు చేసుకున్నాయి. సంక్రాంతి పండుగ వేళ ఎగుర వేస్తున్న పతంగులతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మాంజా దారం మెడకు చుట్టుకొని సైనికుడు మృతి చెందారు. గాలిపటం ఎగరేస్తూ భవనంపై నుంచి పడి యువకుడు దుర్మరణం చెందాడు. సైన్యంలో సేవలందిస్తున్న కోటేశ్వరరావు హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. విధులు ముగించుకొని ఆయన ఇంటికి వెళ్తున్న సమయంలో లంగర్‌హౌస్‌పై వద్ద మెడకు మాంజా చుట్టుకుంది. దీంతో కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలకు గురైన ఆయన పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. కోటేశ్వరరావు విశాఖపట్నంకు చెందినవాడు.యువకుడు బిల్డింగ్‌పై నుంచి కిందపడి తీవ్ర గాయాలతో రక్తస్రావం అయ్యి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన ఘటన అల్వాల్‌లో చోటు చేసుకుంది. చనిపోయిన యువకుడు పేట్ బషీర్‌బాగ్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ కుమారుడు ఆకాశ్‌గా గుర్తించారు. ఈ సంఘటనపైన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పతంగుల కారణంగా గత రెండురోజుల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. పండుగ వేళ మృతుల కుటుంబాల్లో విషాదం అలుముకున్నది. మాంజాదారంపై నిషేధం ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా పలువురు విక్రయిస్తున్నారు. పతంగులను ఎగురవేస్తూ ఇష్టారాజ్యంగా వదిలివేస్తుండడంతో మాంజాదారంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే, పక్షులు సైతం బలవుతున్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు.

### హై టెన్షన్ వైర్లకు చిక్కుకున్న గాలిపటాన్ని తీస్తూ ..

జోగిపేట : హైటెన్షన్ వైర్లకు చిక్కుకున్న గాలిపటాన్ని తీసే ప్రయత్నంలో విద్యుద్ఘాతానికి గురైన ఒక వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన సంగారెడ్డి జిల్లా అందోల్ మండలంలోని జోగిపేట పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. పటాన్‌చెరు మండలంలోని ఇస్నాపూర్ ప్రాంతంలో గల ఓ ఫార్మా కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం(35) సంక్రాంతి పండుగ సందర్భంగా భార్య, పిల్లలతో కలిసి జోగిపేటలో నివాసముంటున్న మామ ప్రసాద్ ఇంటికి వచ్చారు. ఆదివారం ఉదయాన్నే బిల్డింగ్‌పై పిల్లలతో కలిసి గాలిపటాలు ఎగురవేసి అందరూ ఆనందంగా గడిపారు. పిల్లలు ఎగురవేస్తున్న గాలిపటం బిల్డింగ్‌కు సమీపంలో ఉన్న హై టెన్షన్ వైర్లకు తగిలింది. ఈ క్రమంలో ఆ వైర్ల నుంచి గాలిపటాన్ని తీయడానికి సుబ్రహ్మణ్యం ప్రయత్నించగా.. ఒక్కసారిగా కరెంట్ షాక్ తగిలింది. దాంతో అతడు రెండంతస్తుల భవనం పైనుంచి కిందపడిపోగా.. తీవ్ర గాయాలయ్యాయి. ఆయన్ను ముందుగా స్థానిక జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడినుంచి సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు. కాగా భర్తను కాపాడబోయే క్రమంలో మృతుని భార్య చాముండేశ్వరికి గాయాలయ్యాయి. అలాగే వారి ఓ కుమారుడికి కూడా గాయాలు అయ్యాయి. మృతుడి స్వస్థలం కృష్ణాజిల్లా గుడివాడ ప్రాంతం.